RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 259 మంగళవారం జూలై 15 2025, పేజీలు - 4 వేల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# నరకానికి నకళ్లు

## అస్తవ్యస్తంగా రహదారులు




## చేగుంట రోడ్ల దుస్థితి

1, మండల పరిధిలోని భీమ్రావుపల్లి, చిత్తోజు పల్లి మీదగా ధర్మారం వరకు రోడ్డు మరమ్మతులు చేపట్టాలి,
2, కర్నాల్ పల్లి ఎల్లమ్మ దేవాలయం నుండి చిన్నశివనూర్, పెద్దశనూర్ గోపాల్పూర్, చందాయి పేట్, రోడ్డు మరమ్మత్తులు చేయాల్సిన అవసరం ఉంది,
3, మక్క రాజుపేట నుండి గొల్లపల్లి వరకు, మట్టి రోడ్డు ఉంది, దీనిని దాంబర్ రోడ్డు వేయవలసిన అవసరం ఉంది, కన్యారం గ్రామం నుండి, రుక్మాపూర్ వరకు మట్టి రోడ్డు ఉంది దీనిని బాగు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది,

**-కంకర తేలి,గుంతలమయమైన రోడ్లు**
**-ప్రాణాలు అరచేతిలో పట్టుకొని ప్రయాణం**
**-అవస్థలు పడుతున్న వాహనదారులు**
**-దుమ్ము ధూళితో ఉక్కిరిబిక్కిరి అవుతున్నప్రజలు.**
**-ఏళ్లుగా మరమ్మత్తులకు నోచుకోనికి వైనం,**
**-ప్రకటనలకే పరిమితమైన పాలకుల హామీలు**
**పట్టించుకోని అధికారులు**

మనప్రజాప్రతినిధి//మెదక్ జిల్లాచేగుంట జులై14: చేగుంట మండలంలో 29 గ్రామపంచాయతీలు 58,865 జనాభా ఉంది, ఈ మండలానికి ఎన్ హెచ్ 44 జాతీయ రహదారి కలదు, మండలంలో రోడ్డు భవనాల, పంచాయతీరాజ్ శాఖల పరిధిలోని, ప్రధాన రహదారులతో, పాటు అంతర్గత రోడ్ పరిస్థితి చాలా దారుణంగా తయారైంది, మండలంలో చాలా గ్రామాలలో,చాలాచోట్ల రహదారుల వెంబడి కంకర తేలి,గుంతలుగా, మాయంగా మారాయి, రానున్న వర్షాకాలంలో పరిస్థితి మరి దారుణంగా ఉంటుందని చెప్పాలి, గ్రామాలలో అస్తవ్యస్తంగా ఉన్న రహదారులతో వాహనదారులు ఇబ్బందులు పడుతూ ప్రయాణిస్తున్నారు, పలు గ్రామాల్లో కొన్ని ఏళ్లుగా రోడ్లు పనులు చేపట్టక పోగా, అవి అసంపూర్తిగా నిలిచిపోయాయి, దీంతో గుంతల మయమైన కంకర తేలిన రోడ్లలో, వాహనదారులు,ధూళితో అవస్థలు పడుతూ ప్రయాణం చేయాల్సి వస్తుంది, మండలంలో చాలా గ్రామాల్లో అధ్వాన రోడ్ల వల్ల వాహనదారులు తరచు ప్రమాదాల బారిన పడుతున్నారు, కొన్ని గ్రామాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది, రాత్రి సమయంలో గుంతల పడి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు చాలా ఉన్నాయని గ్రామస్తులు వాపోతున్నారు, ఎన్నికల సమయంలో రోడ్లను బాగు చేసి ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తామని, ప్రగల్భాలు పలికిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నేతల మాటలకే పరిమితం అవుతున్నాయని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు, ప్రగతికి సోపాలైన గ్రామ రోడ్లను అభివృద్ధి చేయడంలో, అధికార యంత్రం, తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తుందని, గ్రామస్తులు మండిపడుతున్నారు, ఇప్పటికైనా పాలకులు,అధికారులు,ప్రత్యేక చొరవ చూపి రోడ్లను బాగు చేయాలని, మరమ్మత్తులు, పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## గుంతల రోడ్లతో అవస్థలు పడుతున్నాం

చేగుంట మండలం పరిధిలోని కర్ణంపల్లి రేణుక ఎల్లమ్మ దేవాలయం నుండి చిన్న శివనూర్, పెద్ద శివనూర్, చందాయ్ పేట్ వరకు రోడ్డు ప్రయాణం భయంకరంగా ఉంటుందని, రోడ్డు మొత్తం గుంతలుగా మారి, కంకర తేలి, అస్తవ్యస్తంగా మారింది, పెద్ద శీను నుండి చందాయి పేట్,వెళ్లే రహదారి వెంట కేజీ విల్ తో ట్రాక్టర్స్ పోవడం వల్ల అస్తవ్యస్తంగా మారింది, చిన్నపాటి వర్షం పడితే రాత్రి వేళలో ఈ దారిలో ప్రయాణించడం అంటే సాహసం చేయడమే అని చెప్పాలి, ఎన్నికల అప్పుడు ఓట్ల కోసం ఎన్నో హామీలు ఇచ్చిన నేతలు, పదేళ్లుగా రోడ్డు బాగు చేసే పరిస్థితి లేదు, అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదు,బాసారాజు వ్యవసాయదారుడు


బాసారాజు, వ్యవసాయదారుడు